కథ

# మార్పు

శ్రీదేవి ప్రభాకర్ జంధ్యాల

గడియారంలోని ముల్లు సాయంత్రం 5 గంటల 20 నిమిషాలు చూపిస్తున్నాయి. డిశంబరు నెల. హేమంత ఋతువు కనుక చలి బాగా ముదిరింది. అప్పుడే చీకట్లు నాలుగు ప్రక్కలా ముసురుతున్నాయి. ఆఫీసుల్లో వారికి ఇంటి ముఖం పట్టే సమయమది.

వాణి ఒక ఎమ్.ఎన్.సి.లో పనిచేస్తున్నది. సాధారణంగా రోజూ ఈ సమయానికి తన పని ముగించుకుని వెళ్లే ప్రయత్నంలో వుంటుంది. స్పెషలు బస్సు 6గంటలు కొట్టగానే బయల్దేరుతుంది.

సేల్సు స్టేటుమెంటు కావాలనటంతో లంచిబ్రేకు తీసుకోకుండా డేటా ఫీడ్ చేసింది. అమ్మయ్య రెడీ అనుకునే లోపల డేటా కరప్టు అయింది. మధ్యాహ్నం నుంచి పడ్డ శ్రమంతా వృథా! మళ్లీ మొదలెట్టి చెయ్యాలంటే కనీసం రెండు మూడు గంటలైనా పడుతుంది.

ఈ పని నా పని, నేనే చెయ్యాలని నిశ్చయించుకుంటే వెనుకాడే మనిషి కాదు వాణి. కష్టమైనా ఏ పనీ అసాధ్యం కాదనుకునే తరగతికి చెందినది ఆమె.

ఏ పనికైనా మనస్సు ప్రధానం. మనస్సుకి స్వాంతన లేకపోతే రేసు గుఱ్ఱంలా పరిగెడుతుంది తప్ప స్థిరంగా వుండదు. ప్రొద్దుట నుంచీ ధ్యాసంతా బాబు మీదే వున్నది. అందుకని పని సవ్యంగా సాగటం లేదు. చంటిబాబు మూసిన కన్ను తెరవకుండా పడుకుని వున్నాడు. జ్వరం తీవ్రంగా వున్నది. అస్వస్తతగా వున్న పిల్లల్ని క్రచ్‌లో విడవటానికి లేదు. పనిమనిషి దగ్గర అప్పజెపుదామంటే కనకమ్మ రాలేదు. శెలవు పెడ్దామంటే అన్నీ జూన్‌లోనే ఖర్చయిపోయాయి. శీను చూసుకుంటానన్నాడు. కానీ అతను 24 గంటల డ్యూటీ చేసి ఉదయం 6 గంటలకు ఇల్లు చేరాడు. పూర్తి విశ్రాంతి తీసుకోకపోతే మర్నాడు డ్యూటీ చెయ్యలేడు. అందులో జ్వరం వస్తే బాబు చాలా సతాయిస్తాడు. పేచీలు పెట్టి ఏడుస్తాడు. ఆయాసపడుతూంటే భుజం మీద వేసుకు తిప్పాలి. నానా చికాకు పెడతాడు. మధ్యాహ్నం పర్మిషను తీసుకోవాలంటే పని కంప్లీట్ చెయ్యలేదని అడగలేదు. ఇన్ని చికాకులకు తోడు తలనొప్పి తోడైంది. ఆత్రుత, ఆకలి కల్సి కడుపులో పేగుల్ని కదిపేస్తున్నాయి. బాస్‌కి ఎలా సర్ది చెప్పాలో తెలియక మనస్సు అతలాకుతలంగా వున్నది. ప్రతికూల పరిస్థితులు తనను అసహాయంగా మార్చి తనమీద తనకే కోపం తెప్పిస్తున్నాయి.

వనజ క్రొత్తగా వచ్చిన బాస్. రెండు ప్రాజెక్టులను ఏక కాలంలో చేపట్టింది. ఆవిడొక పని రాక్షసి. ప్రపంచంలో ఆమెకెప్పుడూ రెండే విషయాలు స్ఫురిస్తాయి! మొదటిది పని, రెండోది పనిలో విజయం. పని తప్ప మరేదీ ప్రేమించ తగ్గది కాదు అని ఎవర్ని ఏదీ తన మనస్సులోనికి రానివ్వదు. ఆఫీసరునన్న అహంకారం కోకొల్లలుగా కొండలు గుట్టలుగా పెంచుకున్నది. పని కాలేదంటే ఫిరంగిలా పేలుతుంది. పనిలో ఉత్సుకతను పెంచుకుంటే మెప్పు తప్పక తనంతటదే వస్తుందన్నది ఆమె సిద్ధాంతం. ఒక ప్రణాళిక తర్వాత మరొకటి రూపొందుతూ, మెళకవలూ సుళువులూ నేర్పుతూ తన క్రింది వారిని ఏకత్రాటిమీద నడపటంలో ఆమె సమర్ధవంతురాలు. అందుకే చాలా చిన్న వయస్సులోనే అంచెలంచెలుగా ఎదిగి వచ్చింది. ఆమె నిబద్ధత చూస్తే గౌరవం కలుగుతుంది, ప్రావీణ్యం చూస్తే ఆశ్చర్యమేస్తుంది. పని కరక్టుగా ప్రజెంటు చెయ్యకపోయినా మిస్టేక్స్ దొర్లినా గయ్యి మంటుంది. మరీ కోపమొస్తే కాగితాలు చింపి చెత్త బుట్టలోకి విసిరేస్తుంది. ఆమెతో కల్సి పని చెయ్యాలంటే చాలా మంది జంకుతారు. అనుకున్న పని, అడిగిన సమయానికి అందజెయ్యకుంటే ప్రోలాంగ్‌డ్ హేమర్ తప్పదు. పనిపట్ల శ్రద్ధ లేదని, సామర్థ్యం లేకపోతే జీవితంలో పైకి రాలేరని, నైపుణ్యం లేనివారు ఆఫీసుకి అలంకార ప్రాయులని నానా విధాలుగా విమర్శిస్తుంది. వేలలో జీతం తీసుకుంటున్నందుకు మనస్సు బుద్ధి పెట్టి బుఱ్ఱతో పని చెయ్యాలని హేళన చేస్తుంది. తనకు తలవొంపులు తెస్తున్నారని విసుక్కుంటుంది. ఆమె దగ్గర పని చెయ్యటం కత్తిమీద సాము లాంటిది.

మేనేజ్‌మెంటుకు ఆమె అత్యంత ప్రీతిపాత్రురాలు. అలాగే ఆమె దగ్గర శ్రద్ధగా పనిచేసిన వాళ్ల ఫ్యూచరు మూడు పూలు ఆరు కాయలుగా ఫలిస్తుంది. అందుకే వాణి మనస్సులోని ఆత్రుతను భరిస్తూ తలనొప్పితోనైనా పనిచేసింది, సెలవు పెట్టలేదు. అయినా ఆమె శ్రమ ఫలించలేదు. ఆఫీసు వదలాలంటే భయంగా వున్నది. అదే సమయంలో బాబు గురించి తలుచుకుంటే మనస్సు కకలావికలమవుతున్నది.

కాంతిహీనంగా వున్న ఆమె ముఖాన్ని చాలాసేపటి నుంచి పరికించి చూస్తున్న మాధవన్ వుండబట్టలేక ప్రశ్నించాడు- "ఎందుకలా వున్నావు? ఏమైంది?"

"రాజుకి జ్వరం చాలా తీవ్రంగా వున్నది. మేడమ్ టూర్ నుంచి వస్తూనే ఎస్.ఎస్.లు కావాలంటే మధ్యాహ్నం నుంచి అదేపని మీద వున్నాను. కానీ కంప్యూటరు డౌన్ అయింది. ఒక్క స్టేటుమెంటు కూడా సేవ్ కాలేదు. ఏం చెయ్యాలో ఎలా చెప్పాలో తెలియక దిగులుగా వున్నది".

"నువు తప్పుకో నేను చూస్తాను" అంటూ ప్రోగ్రామ్‌లోకి ఎంటరయ్యాడు మాధవన్.

అతను ఆపదలో వున్నవారికి ఆపద్బాంధవుడు. నీ పని నేను చేసి పెడతానంటూ సంతోషంగా బాధ్యతను తీసుకుంటాడు. అతని కలుపుగోలుతనం స్నేహశీలత, మృదుస్వభావం అందరినీ ఆకట్టుకుంటుంది. కృతజ్ఞతతో వాణికి మాటలు రాలేదు.

"ఆలస్యమైతే బస్సు మిస్సవుతావు నువ్వెళ్ళు" అన్నాడు మాధవన్ తల తిప్పకుండానే.

బ్రతుకు జీవుడా అనుకుంటూ సీటులోంచి నాలుగడుగులు వేసిందో లేదో వనజ రానే వచ్చింది. ఆమెతోపాటు ఎప్పటిలాగానే మరో నలుగురు ఆఫీసర్లు సీరియస్‌గా మాట్లాడుకుంటూ నడుస్తున్నారు.

వాణిని చూస్తూనే "ఎస్.ఎస్.లు రెడీనా?" అంటూ ప్రశ్నించింది. జవాబు చెప్పటానికి వాణికి ధైర్యం చాలలేదు. ఎలాగో గొంతు పెగల్చుకుని చెప్పింది "బాబుకి హై ఫీవర్. అందుకని...."

"అంటే ? అసైన్డ్ జాబు కంప్లీట్ చెయ్యకుండా వెళ్ళిపోతున్నారా?" చాలా ఆశ్చర్యంగా పెద్దఘోరం జరిగిపోతున్నట్టు ఫీలవుతూ అడిగింది. "మీకిచ్చిన పని చెయ్యలేకపోయానన్న చిన్నతనం గాని, పూర్తి చెయ్యాలన్న స్ఫూర్తిగాని లేదన్నమాట" అన్నది కాళికా రూపం దాల్చి.

"అది కాదు మిస్ వనజా" వాణి సంజాయిషీ చెప్పబోయింది.

"ఏది కాదు"? ఈసడింపుగా అన్నది వనజ. "నెల తిరిగేసరికి రూపాయికి తక్కువ కాకుండా జీతం కావాలి. అవసరానికి సెలవులు కావాలి. అందరితోపాటు అన్ని ఫెసిలిటీస్ కావాలి. కానీ పని మాత్రం చెయ్యకూడదు"

ఒకదాని తర్వాత మరొకటి సూటిగా గుచ్చుకుంటున్న వ్యంగ్య బాణాలను ఎదుర్కోలేక వాణీ చిన్న బుచ్చుకున్నది. కళ్ల నుంచి ధారాపాతంగా కురుస్తున్న కన్నీటిని అపుకోలేకపోయింది.

మాధవన్ మధ్యలో కల్పించుకుని సీరియస్‌గా చెప్పాడు "డాటా కరప్ట్ అయింది. నేను రీకాప్చరు చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నాను. వాళ్ల బాబుకి జ్వరం చాలా ఎక్కువగా వున్నదట అందుకని ఇంటికెడుతున్నది"

అధికారం చేతిలో వున్న వనజ మాటకు ఎవరు ఎదురు చెప్పినా సహించదు. వాళ్లను ఖండ ఖండాలుగా చేసి పడేస్తుంది. "ఈ రోజు పిల్లాడికి, రేపు మొగుడికి ఎల్లుండి తనకు బాగోదు. అందుకని పని రోజూ ఎగ్గొడుతుందా? అటువంటప్పుడు హాయిగా ఇంట్లోనే వుండచ్చు కదా! అటు ఇల్లు కావాలి, ఇటు ఉద్యోగం కావాలి, ఆఫీసులో హోదా కావాలి, జీతం కావాలి, అది తెచ్చే సరదాలు కావాలి. ఇదెక్కడి న్యాయం?"

కోపంలో వళ్లు మర్చిపోయి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నది. వనజను మాధవన్ తట్టుకోలేకపోయాడు. త్వరగా ఆమె వాక్ ప్రవాహాన్ని ఆపాలనుకున్నాడు. "మిస్ వనజా? వాటీజ్ యువర్ ప్రోబ్లమ్. ఎస్. ఎస్.లు కావాలి. అంతేనా? అరగంటలో మీ చేతికిస్తాను. తనని వదలెయ్యండి" అన్నాడు సౌమ్యంగా.

"ఒకరి పని మరొకరు ఎందుకు నెత్తినేసుకోవాలి? ఆమె మీకు జీతమేమన్నా ఇస్తున్నదా? లేక మీకు ఓటీ అవసరముందా?"

విజృంభించిన అహంకారం మహమ్మారి రోగం


లాంటిది. ఆ రోగం యెదుటివారిని హింసిస్తూంటే కల్పించుకోకుండా వుండటం అసమర్థత అనిపించుకుంటుంది. మాధవన్ అసలే సున్నిత స్వభావుడు. వనజ మాటలకు కోపం తారాస్థాయికి చేరుకున్నది. సాధారణంగా ఎదుటి వ్యక్తిని బాధ పెట్టేట్టు మాట్లాడడు. తనను తను అదుపులో పెట్టుకుంటూ అన్నాడు "పెళ్లయిన స్త్రీలకు చాలా బాధ్యతలుంటాయి. అవి మీకు తెలియవు. తల్లిగా ప్రస్తుతం ఆమెకు పిల్లవాడి ఆరోగ్యం ముఖ్యం. అంతే కాని మీ పని కాదు. మీరిస్తున్న జీతం కాదు. మీరు కల్పించే హోదాకాదు. మర్యాదగా తనని ఆఫీసు నుంచి వెళ్లిపోనివ్వండి"

మాధవన్ సమాధానం వింటూనే వనజ నిర్ఘాంతపోయింది. అంతటి వాడిబాణాలు శరాఘాతాల్లా గుచ్చుకున్నాయి. అందరూ ఏమి జరుగుతున్నదా అని కుతూహ

ఎత్తి చూపిస్తే సహించే ఓర్పు ఆమెకు లేదు.

వాతావరణం వేడెక్కిపోయింది. అదొక అనూహ్యమైన సంఘటన. అప్పటిదాకా ప్రేక్షకుల్లా వున్న నీలు, రాఘవ వర్కింగ్ బేలో నుంచి బయటకొచ్చారు. "వనజ తిక్కదని మనందరికీ తెల్సు. ఆ మాటలకంత విలువనియ్యఖ్ఖర్లేదు. నువ్వెంత కష్టపడి పనిచేస్తావో మాకందరికీ తెలుసు" అంటూ నీలు- వాణి కన్నీరు తుడిచింది.

"ఆఫీసు గురించి రేపటి గురించి ఆలోచించవద్దు. నీ పని నే కంప్లీట్ చేస్తేగాని ఇక్కడ నుంచి లేవను. సరేనా! రాజుకి జ్వరం తగ్గకపోతే అవసరమనుకుంటే దగ్గర నర్సింగ్‌హోమ్‌లో చేర్పించు. ఇది నీ దగ్గర



లంతో సీట్లలోంచి నిలబడి చూస్తున్నారు. పెళ్లయిన స్త్రీ, తల్లి లాంటి పదాలు ఆమెను చాలా అవమానపరిచాయి. తన క్రింద పని చేస్తున్న మాధవన్ అందులోనూ మృదుస్వభావి- తనని కించపరుస్తూంటే నిలబడలేక చేతిలో వున్న పేపర్లు విసిరేసి రుసరుస లాడుతూ వెళ్లిపోయింది.

జీవితంలో వివాహం ఒక ముఖ్య అంశం. అలాగే మాతృత్వం అపూర్వమైన అనుభవం. అవి అనుభవించని జీవితం అసంపూర్ణం. పనికి మాత్రమే అంకితమైన ఆమె జీవితంలో వివాహం, సంతానం లాంటి సున్నితమైన బంధాలకు ప్రాముఖ్యతనివ్వలేదు. ఆ లోపాలు మరెవరైనా

పెట్టుకో" అంటూ పర్సులోంచి రెండు వేలు తీసి ఆమె చేతిలో కుక్కాడు మాధవన్.

వాణీ చిన్నబోయింది.

"నిన్ను ఇన్‌సల్టు చెయ్యటం కాదు వాణీ. అనుకోని అవసరాలు వచ్చినప్పుడు డబ్బు దగ్గర పెట్టుకోవటం ముందర జాగ్రత్త కోసం మాత్రమే. టైముకి చాలినంత పైకం చేతిలో లేకపోతే దాని గురించి పరుగులు పెట్టి అసలు సమస్యను వెనక్కు పెట్టలేము. డబ్బు సంపాదించుకోవచ్చు కాని ప్రాణాన్ని తిరిగి తీసుకురాలేము. అప్పుగానే తీసుకో వద్దనకు. మానవత్వమున్న వాడెవడయినా ఈపాటి సాయం చెయ్యకుండా వుండడు" అన్నాడు మాధవన్.

"వనజ క్రాకిష్‌నెస్ మాధవన్ సమాధానంతోనైనా సర్దుకుంటుందనుకుందాము. నేను మా ఆవిడను పికప్ చెయ్యటానికి సికింద్రాబాదు వెళ్లాలి. త్రోవలోనే కనక నిన్ను మీ ఇంట్లో డ్రాప్ చేస్తాను రా వాణీ" అన్నాడు రాఘవ స్నేహంగా ఆమె చేయి పట్టి నడిపిస్తూ.

"ఇప్పటికే అరగంట ఆలస్యమైంది. నీ గురించి రాజు, శీను ఎదురు చూస్తూంటారు. మిగతా విషయాలు రేపు చూసుకోవచ్చు" అంటూ మాధవన్ తొందర చేసాడు.

మరో ఆలోచనకు తావియ్యకుండా నీలూ అన్నది

"ఇంటికి చేరంగానే బాబుకి జ్వరమెలా వున్నదో ఫోను చెయ్యి. నన్ను సహాయంగా వుండమంటే వస్తాను"

వాళ్ల ఆప్యాయతతో వాణీ మనసు మూగపోయింది. కనీసం థాంక్స్ చెప్పాలన్న సంస్కారాన్ని కూడా మర్చిపోయి రాఘవ వెనుక యాంత్రికంగా నడుచుకుంటూ వెళ్లిపోయింది. బాబుని గురించిన ఆందోళన తల్లి మనస్సును తొలిచేస్తున్నది. అది పేగుబంధం అన్నిటికన్నా ఉత్తమమైన, ఉత్కృష్టమైన బంధం.

ఎన్నో రకాల జీవులు కర్మానుసారం తమకు అనుకూలమైన శరీరంతో ఒకచోట జన్మిస్తారు. తలకొక వైపు నుంచి వచ్చినా ఆత్మీయతతో అనురాగబంధాలు పెంచుకుంటారు. ఒకే చోట జీవించి మరలిపోయేటప్పుడు జ్ఞాపకాలను మాత్రం వదలి వెళ్లిపోతారు. అప్పుడీ రాగబంధాలేవీ పట్టి ఆపలేవు. ఇది జీవిత సత్యం.

మాధవన్‌గాని, రాఘవ నీలూలు కాని వాణికి అత్యంత సన్నిహితులేం కారు ఆఫీసు పరిచయాలు మాత్రమే. అలాగే వనజ బద్ధ శత్రువుకాదు. ఆపత్ సమయంలో జాలి, దయ చూపించటమే వారి గొప్పతనం, మంచితనం, మానవత్వం. వనజ దగ్గర అవి లోపించాయి. ఆలోచిస్తే ఈపాటి మానవత తను పనిమనిషి యందు చూపెట్టలేకపోయింది. అందుకే అంటారు 'తనదాకా వస్తే గాని తెలియదని'. రెండు రోజుల క్రితం జరిగిన సంఘటనలు ఒక్కొక్కటి మనోఫలకం మీద కదలసాగాయి.

శనివారం, ఆదివారం కనకమ్మ పనికి రాలేదు. అందరికీ హాలీడేనే. పనులన్నీ తీరుబడిగా చేసుకోవచ్చును కనుక పెద్దగా శ్రమనిపించలేదు. పైగా శీను సహాయం కూడా చేసాడు. శరీరానికి తగినంత ఎక్సర్‌సైజు దొరకటంతో అలసిపోయి త్వరగా నిద్రపట్టింది. కంటినిండా నిద్ర కడుపునిండా తిండితో వుత్సాహంగా కూడా అనిపించింది. సోమవారం కనకమ్మను చూడంగానే ప్రాణానికి తెరిపిగా అనిపించింది. వస్తుందో రాదోనన్న భయంతో సగం పనులు అప్పటికే హడావిడిగా ముగించుకొన్నది, అలసిపోయింది. వూపిరి సలపని రొటీన్‌తో చిరాకు, చెప్పకుండా మానేసిందన్న కోపంతో చీరచెంగు బిగించి నోరు విప్పింది.

"నెలలో ఇప్పటికిది పదో దుమ్మా. చెప్ప పెట్టకుండా మానేస్తావు ఇంకా ఎన్ని ఎగనామాలు పెట్టాలనుకుంటున్నావు? చెప్పు" అన్నది కళ్ళు పెద్దవి చేసి. "నేను చేసుకోలేకనే కదా నీమీద ఆధారపడ్డది. శని ఆదివారాలు విశ్రాంతి లేకపోతే నేను ఆఫీసులో పనెలా చూసుకుంటాను అనుకుంటున్నావు. ఆ రెండు రోజులు మానెయ్యద్దని బ్రతిమాలుకుని చెప్తాను. అయినా నీకు చీమ కుట్టినట్టయినా వుండదు. నా నెత్తినెక్కి పిండి కొడుతున్నావు. జీతం మట్టుకు పట్టుకోనివ్వవు. ఈ నెల మాత్రం నువ్వు అరిచి గీపెట్టినా పది రోజులకు పట్టుకోకుండా వుండను ఏమనుకుంటున్నావో!" అన్నది ఏకబిగిన. ఆ మాటల ధాటికి తట్టుకోలేనట్టు కనకమ్మ గోడకి అనుకుని బితుకు బితుకుమంటూ నిలబడింది.

"నిన్నా మొన్నా ఎందుకు రాలేదేమని అడుగుతున్నాను. నోరు విప్పవేం?" అంటూ కసురుకుంది. కనకమ్మ నోరు విప్పే అవకాశమే ఇవ్వలేదన్నది మర్చిపోయి "అదికాదమ్మా..." అంటూ గొంతు పెగుల్చుకుంటూ అన్నది. వాకిలి వూడవటానికి తెస్తున్న చీపుర్ని విసిరి కొట్టింది వాణి.

"నీ సంజాయిషీలు వినే తీరుబడి నాకు లేదు. పో..పోయి హాలులో వూడువు"

కారుణ్యమన్నది ఈషణ్మాత్రమైనా చూపెట్టని యజమానురాలివైపు దీనంగా చూస్తూ "నా మాటినమ్మా" అంటూ వేడుకొన్నది.

"నీ కల్లబొల్లి కబుర్లు వినే ఓపిక లేదు నాకు. పెద్ద బాబుని లేపి స్నానం చేయించాలి స్కూలుకి టైమయింది. ఎవరిదో చావయింది లేక తాగొచ్చి మొగుడు, చితకబాదాడంటూ ఏకరువు పెట్టకు. అబద్ధాలు అతికినట్టు చెప్పగలవు" అన్నది.

సాటి మనిషిని చీమ కన్నా హీనంగా చూస్తున్నానన్న ధ్యాసే లేదు. ఆమె శ్రమను తను ప్రతి నెలా డబ్బు పెట్టి కొనుక్కుంటున్నది కనుక తనకు సంతృప్తి కలిగేటంతవరకూ ఆమె శ్రమించి పనిచెయ్యాలన్నదే ఆమె సిద్ధాంతం. అంతేకాని సాటిమనిషి చెప్పాలని ప్రయత్నిస్తున్న రెండు మాటలు వినాలని లేదు.

వాణీ అరుపులు వింటూ శీను నిద్రలేచి వచ్చాడు.

"వాణీ! కనకమ్మ మాట విని తర్వాత నీకిష్టమొచ్చినట్టు చెయ్యి. ముందర తనని చెప్పనివ్వు" అన్నాడు. అతడి గొంతులో వినిపించిన కఠినత్వానికి, అధికారానికి విస్తుపోయింది వాణి.

"చెప్పమ్మా, చెప్పు. చెవులకింపుగా నీ కహానీ చెప్పు" అన్నది వ్యంగ్యంగా.

"వుష్" అంటూ నోటి మీద వేలుంచి అదమాయించాడు శీను.

అతని మద్దతుతో కనకమ్మ కొంచెం తేరుకున్నది. "నా పెద్ద కొడుకు శుక్కరారం స్కూల్లో ఏం తిన్నాడో తెల్దమ్మా. రాతిరి పడంగానే ఒక్కమ్మడి ఇరేచకాలు వాంతులు. నా కాళ్లే చేతులాడలేదమ్మ. అర్ధ రేతిరికాడ ఆడదాన్ని నేనేడకు తీసుకుబోదునా దేవుడా అంటూ గమ్మునుండి పోయినా. నిన్న పొద్దుటేల దవాఖానాలో జేర్పించినా. పిల్లోడు కన్ను తెర్వలేదమ్మా. సూది మందేసినారు. జఁర్రా మందులు రాసినారు. పైసలడుక్కుందామని వచ్చినా" అన్నది ధైర్యాన్ని కూడదీసుకుంటూ.

"అద్గదీ. డబ్బు కావాలి గనుక పరిగెత్తుకొచ్చావు. అంతేకాని పనిచెయ్యటానికి కాదు" అన్నది వాణి.

"నా పిల్లోడి పానాల ఫికరులో వున్నానమ్మా. నీకు పుణ్యముంటది. పెద్ద మనసు చేసుకుని సగాయం చెయ్యమ్మా"

"ఎంత ఇచ్చినా నీలాంటి వాళ్లకి విశ్వాసమనేదే వుండదు. చిన్న, చిన్న జబ్బులకి పెద్ద హాస్పిటలుకి పరిగెత్తటమెందుకు? డబ్బులకి తడుముకోవటమెందుకు?" అంటూ లాపాయింటు లాగింది వాణి.

శీను షర్టు జేబులో నుంచి రెండు నోట్లు తెచ్చి కనకమ్మకిచ్చాడు "కనకమ్మా త్వరగా వెళ్లి మందులు తీసుకో. ఆలశ్యమైతే ఏం జరుగుతుందో మనకెవరికీ తెలియదు" అన్నాడు.

వాణి నోరు తెరిచి ఏదో అనబోతూంటే "నాకో స్ట్రాంగ్ కాఫీ కావాలోయ్ వాణీ" అన్నాడు.

కనకమ్మ కృతజ్ఞతతో దండం పెట్టింది. అది డబ్బులిచ్చినందుకో లేక వాణి బారి నుంచి కాపాడినందుకో అతనికి తెలియలేదు.


"అమ్మా! రేపటి కాడ నా కొడుక్కి జర నెమ్మదైతే తప్పకుండా పనికెక్కుతాను. ఓపిక పట్టు తల్లి. నీ చేత కాకుంటే గిన్నెలు బట్టలు ఇడిచెయ్యి. నేనొచ్చి చేసిపెడతాను" అన్నది వడి వడిగా వెళ్లిపోతూ. మరికొంచెం సేపు నిలబడితే చేతిలో పడ్డ పైసలు వెనక్కు తీసేసుకుంటుందేమోనన్న భయం లేకపోలేదు. వాణి అట్టుడికినట్టు వుడికిపోయింది. శీనుని చూసి పెదవి విప్పలేదు. అలాగే కాఫీ కప్పు తెచ్చి శీను చేతిలో పెట్టింది.

"కోపం వచ్చిందా వాణీ?" అంటూ మృదువుగా ప్రశ్నించాడు.

మౌనమే అతనికి జవాబయింది.

"కొడుక్కి బాగోలేదన్న ఆమె ఆరాటాన్ని అర్థం చేసుకో వాణీ. తల తాకట్టు పెట్టయినా తన సంతానాన్ని కాపాడుకోవటమే కర్తవ్యమనుకుని నీ తిట్లన్నీ భరించింది. ఎంత కించపరిచినా ఎదురు తిరిగి జవాబివ్వలేదు పాపం! ఆమెకి మాత్రం ఆత్మాభిమానం వుండదనుకుంటున్నావా? ఆమె వ్యక్తిత్వం ముందు మాతృత్వం తలవంచింది. అవసరం ఆమె నోరు పెగలనియ్యలేదు. బీదరికం మనిషికి కాని, మనస్సుకి, మమతకు కాదన్న నిజం నాకు స్పష్టంగా కనిపించింది. రెండు రోజుల బట్టి తిండి తిన్నదో లేదో, నిద్రపోయిందో లేదో భగవంతుడికే తెలియాలి. పేద వాళ్లకిన్ని కష్టాలెందుకు పెట్టాడో పరమాత్ముడు. డబ్బు చేతికి అందగానే ఆమెలో కనిపించిన రిలీఫ్‌ను చూసావా? కొడుక్కి నయమైపోయినట్టే అనుకున్నది పిచ్చిది" అన్నాడు శీను.

ఏ విషయాన్నయినా అన్ని కోణాల



నుంచి పరిశీలించి మనస్సుకి హత్తుకునేలా విశ్లేషిస్తాడు శీను. ఎదుటి వారి స్థానంలో మనని వూహించుకుంటే వారున్న విషమ పరిస్థితులు బాగా గ్రహించగల్గుతాము. అప్పుడు మనం చేతనైన సహాయం చెయ్యగల్గుతాము అంటాడు.

అప్పటికీ వాణి మనస్సులో కనకమ్మ పట్ల జాలి కల్గ లేదు. శీను ధాతృత్వం అందులోనూ తనని ఖాతరు చెయ్య కుండా కనకమ్మను తలమీద పెట్టుకోవటం అసలు రుచిం చలేదు. అదీకాక తనేదో అపరాధం చేసినట్టు చిన్నపిల్లలకి చెప్పినట్టు సుదీర్ఘ వుపన్యాసం అనుకున్నది. "ఇంటిపనులు చేస్తే తెలుస్తుంది. ఈ పనంతా ఎవరు చేస్తారు? నా మొగుడా?" అంటూ విసురుగా ప్రశ్నించింది.

"సరే, అలాగే. చేసిన పాపానికి ప్రాయశ్చిత్తంగా మిగి లిన పనులన్నీ నీ మొగుడే చేస్తాడు" అన్నాడు నవ్వుతూ.

వాతావరణం కొంచెం చల్లబడింది.

పిల్లలకు స్నానాలు చేయించి బట్టలు వేసి తయారు చేసాడు. హోటలు నుంచి టిఫిను తీసుకొచ్చి తినిపించిన తర్వాత పెద్దబాబుని స్కూల్లోను, చిన్న బాబుని క్రచ్‌లోనూ వదిలి వచ్చాడు. ఈ లోపు వాణీ తయారయివుంటే బస్సు స్టాపు దాకా లిఫ్టు ఇచ్చాడు. డిన్నరు కూడా బయట నుంచే తెప్పించుకున్నారు. మర్నాడు కూడా అలాగే గడిపేసారు. అప్పటికి వాణికి కొంచెం విశ్రాంతి దొరికింది. అప్పుడు కనకమ్మ గురించి శాంతంగా ఆలోచించింది. మానవత్వం మేలుకున్నది. జాలి, దయ, క్షమ అనేవి మేలుకున్నాయి. తన ప్రవర్తన తనకే సిగ్గనిపించింది. ఇంకెప్పుడూ ఎవరి దగ్గరా అంత కఠినంగా కసాయిలా ప్రవర్తించ కూడదను కున్నది. కనకమ్మతో సౌమ్యంగా మాట్లాడాలని నిర్ణయించు కున్నది.

బుధవారం తెల్లవారకముందే కనకమ్మ పనికి వచ్చింది. తలుపు తీస్తూనే "నీ కొడుకెలా వున్నాడు?" అంటూ పరామర్శించింది.

"అయ్య పుణ్యమమ్మా! మందు నోటికి తాకంగానే లేచి కూకున్నాడు. మంచి మనసున్న మిమ్మల్ని భగవంతుడు చల్లంగా చూస్తాడమ్మా"

"ఇంటికి వచ్చేసాడా?"

"లేదమ్మా! చిన్నోడు వున్నాడక్కడ. ఈడ పని ముగించు కుని దవాఖానాకి పోత. ఇడిపించుకు పొమ్మంద్రు" అన్నది.

"అంత చిన్నవాడేం చూసుకుంటాడు?"

"పెద్దోడు నిద్రబోతుండడు. లేపి కూకుండ బెట్టినా. నర్సులొచ్చేసినారు. ఏదన్నా కావాలంటే చిన్నోడు తెచ్చిపెడ్తాడు" అన్నది ధైర్యంగా.

"అయ్య పుణ్యమా అని నా కొడుకు బాగ యిండమ్మా? నిన్న మధ్యనేటికే లేచి కూకుండు. కాని నా చెల్లె కూతురు నాల్గు దినాలయినా దవాఖానలోనే వున్నది. ఆడు ఈ పిల్లది ఒకటే క్లాసు. అదే స్కూలంట"

"అంటే ఇద్దరూ ఒకటే తిండి తిన్నారా?"

"అద్గదే గదమ్మా. పిల్లది వాంతి చెయ్యలేక సొమ్మసిల్లి పోతుందట. మందు మార్చాల, పైసలట్టుకురమ్మన్నారంట. కూలికి పోకుంటే రోజు గడిచే పద్ధతి కాదమ్మ ఆళ్లది. నా తాడ మిగిలిన నూరు చెల్లె చేతిలో పెట్టినా. దవాఖాన మార్చమని మంచిగ బుర్రలోకి తోపివచ్చిన"

కనకమ్మ తనకంటే ఎంతో వున్నత స్థితిలో వున్నట్టని పించింది. ఎదుటి మనిషి కష్టాన్ని తెల్సుకుని సహాయం చెయ్యగల్గిన గొప్ప మనస్సున్న వ్యక్తి తనకున్న అనుభవాన్ని, వాత్సల్యాన్ని వేరే వాళ్లకు చెప్పగల్గిన నేర్పరితనమున్న వ్యక్తి మూర్తీభవించిన కారుణ్యమంటే ఆమే అనుకున్నది. తను మారాలని స్వార్థాన్ని కొంచెం అదుపులో పెట్టుకోవాలని ధృఢంగా నిశ్చయించుకున్నది. ఆ రోజు దిన చర్యలు అన్నీ సక్రమంగా, టైములో జరిగిపోయాయి. ఆఫీసులో వత్తిడి తక్కువగా వుండటం వల్ల విశ్రాంతిగా వున్నట్టనిపించింది.

గురువారం ఉదయం కనకమ్మ మళ్లీ గైరుహాజర యింది. వాకిలి వూడ్చి ముగ్గేసింది. కాఫీ ఫిల్టరువేసి పాలు కాచుతూ గీజరు వేసుకుని స్నానం చేసింది. శీను నైట్ డ్యూటీ చేసి అలసిపోయి వచ్చాడు. ఇద్దరూ కల్సి కాఫీ త్రాగారు. అతను ఒక గంట పడుకుని లేస్తానన్నాడు. పెద్ద బాబుని లేపి పళ్లు తోమి స్నానం చేయించి పాలు త్రాగి స్తూండగా బస్సు హారను వినిపించింది. వాడిని బస్సులో కూర్చోపెట్టి వచ్చి కుక్కరు స్టౌ మీద కెక్కించింది. శీను గురించి ఉప్మా చేస్తూండంగా చిన్నబాబు ఏడుస్తూ లేచి కూర్చున్నాడు. పక్క బట్టలన్నీ తడిపేసాడు. జ్వరం పేలిపో తున్నది. చన్నీటితో ఒళ్లు తుడిచి బట్టలు మార్చి క్రోసిన్ వేసింది. కుక్కరు విజిల్ విని ఆర్పేసి వచ్చి జర్వం కొలిస్తే ధర్మామీటరులో **103** డిగ్రీలున్నది. టైము చూస్తే **9** గంటలు ఆదర్దాగా శీనుని నిద్రలేపింది.

"కంగారు పడకు వాణీ. డాక్టరు వాత్సవ వచ్చే వుంటారు. బాబుని అక్కడికి తీసుకెళ్దాము" అంటూ గబ గబ బట్టలు మార్చుకున్నాడు.

అప్పటికే పేషెంట్లు క్యూ కట్టి వున్నారు. బాబుని ఎగ్జా మిన్ చేసి వైరల్ ఫీవరని మందులు రాసిచ్చాడు. ప్రతి 3గంటలకు టాబ్లెట్‌లు వేసి పాలు త్రాగించమన్నాడు. వాణి ఆఫీసుకి వచ్చేసింది.

ఎడతెరిపి లేకుండా **24** గంటలు డ్యూటీ చేసిన శీను నిద్రపోకుండా సరైన టైముకి మందు వేస్తాడో లేదోనన్న భయం పీడిస్తున్నది. జ్వరం వస్తే బాబు ఏడుస్తాడు. చికాకు పెడతాడు, మందులు మ్రింగడు, భుజం మీద నుంచి క్రిందకు దిగడు. ఏం తిప్పలు పెడుతున్నాడోనన్న దిగులు, దానిమీద వనజ మాటలు నిస్సత్తువుగా వున్నది. అవమా నంగా కూడా వున్నది.

రాఘవ బండి ఆపి "మీ ఇల్లు వచ్చింది దిగు వాణీ" అన్నాడు.

'థాంక్స్ రాఘవా' అంటూ ఆగకుండా ఇంట్లోకి నడి చింది. కనీసం అతన్ని లోపలకు పిలవాలన్న ధ్యాస కూడా లేదు ఆమెకు.

హాల్లో టి.వి. ప్రక్కన చాప వేసివున్నది. కనకమ్మ కొడుకు నేల మీద పడుకొని నిద్రపోతున్నాడు. మాస్టర్ బెడ్ రూములోంచి శీను గుర్రు వినపడుతున్నది. తలుపులు బార్లా తెరిచి పడుకున్నందుకు కొంచెం చికాకనిపించింది. ఆశ్చర్యంగా పిల్లల బెడ్ రూములోకి తొంగి చూసింది. కన కమ్మ బాబుని వడిలో పడుకో బెట్టుకుని ఐస్ వాటర్‌తో ముఖం కాళ్లు చేతులు తుడుస్తున్నది. చేతిలో బ్యాగు మంచంపైకి విసిరేస్తూ వాణీ నేల మీద చతికిల పడిపో యింది.

"మరేం ఫర్లేదమ్మా. జొరం కూసింత తగ్గింది. పాలు తాపించినా" అన్నది ఓదార్పుగా.

"నీ పిల్లడు నేలమీద పడుకున్నాడు కనకమ్మా, బాబుని నాకిచ్చి వాడిని కూడా ఇక్కడికి తీసుకురా" అన్నది వాణి.

"కూసింత నీరసం కదమ్మా. అలాగే పండుతున్నాడు. నువు చాలా అలిసిపోయినట్టున్నావు. కూసింత కాఫీ కలు పుకొస్తాను" అన్నది బాబుని అందిస్తూ.

ఆ అప్యాయతకు వాణి మనస్సు ద్రవీభూతమైంది. "ఇంకో కప్పు నువు కూడ తెచ్చుకో. బూస్టు సీసా స్టౌ వెన కాల వున్నది. బాబుకి బూస్టుపట్టు" అన్నది.

"ఆడికి అలవాటు లేదు కదమ్మా"

"ఫర్వాలేదు. పాలే కదా నీరసం తగ్గుతుంది"

కాఫీ త్రాగి సేదతీరిన వాణికి మనిషి విలువ అర్థ మైంది. 'తోటివారికి సహాయపడే సంస్కారాన్ని నేర్పని చదువు వృథా. కష్టంలో ఆదుకునేవాడు దుఃఖంలో వున్న వారికి సహాయం చేసిన వారు భగవంతుడితో సమానం' అనుకున్నది.

"అమ్మా! అయ్య పొద్దు కాడ నుంచి బువ్వ తినలేదు. నే మూడు కొట్టంగ వచ్చిన. కూసింత కాపీ యిచ్చినా. కుక్కరు పెట్టనా" అంటూ ప్రశ్నించింది కనకమ్మ ఖాళీ కాఫీకప్పు తీసు కుంటూ.

"ప్రొద్దుటి అన్నం కూరలు తీసుకుని కుక్కరు పెట్టిపెట్టు. మిగతా పనులు నేను లేచి చూసుకుంటాను" అన్నది వాణి కృతజ్ఞతగా.

వాణిలో కనబడుతున్న ఆ మార్పును అబ్జర్వ్ చేస్తూ శీను అబ్బురపడ్డాడు.

